# India offers support for Africa to fight the Omicron variant

November 29, 2021

## ఒమిక్రాన్ వేరియంట్‌పై పోరాటంలో ఆఫ్రికాకు భారత్ తోడ్పాటు

నవంబర్ 29, 2021

కోవిడ్-19 యొక్క కొత్త వేరియంట్, ఒమిక్రాన్ కారణంగా నెలకొన్న అత్యవసర పరిస్థితిని మేము గమనించాము. ఇప్పటివరకు ఈ ఒమిక్రాన్ వేరియంట్ వల్ల ప్రభావితమైన దేశాలకు, ముఖ్యంగా ఆఫ్రికాలోని దేశాలకు మేము మా సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాము.

ఒమిక్రాన్ వేరియంట్ వల్ల ప్రభావితమైన ఆఫ్రికాలోని దేశాలు దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం మేడిన్ ఇండియా వ్యాక్సిన్ల సరఫరాతో సహా వారికి తగిన చేయూతనందించేందుకు భారత ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. కోవాక్స్ చొరవ ద్వారా లేదంటే ద్వైపాక్షికంగా ఈ సరఫరాలను చేపట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మలావీ, ఇథియోపియా, జాంబియా, మొజాంబిక్, గునియా ఇంకా లెసోథో వంటి ఆఫ్రికా దేశాలతో సహా ఇప్పటి వరకు కోవ్యాక్స్ ద్వారా కోవిషీల్డ్ సరఫరాల కోసం ఇచ్చిన ఆర్డర్లు అన్నింటినీ భారత ప్రభుత్వం క్లియర్ చేసింది. బోట్స్వానాకు కోవాక్సిన్ సరఫరాలను కూడా మేము క్లియర్ చేశాము. ద్వైపాక్షికంగా గానీ లేదంటే కోవాక్స్ ద్వారా గానీ కొత్తగా ఏవైనా అవసరాలు (ఆర్డర్లు) వస్తే, వాటిని కూడా వేగవంతంగా క్లియర్ చేయడం జరుగుతుంది.

అత్యవసర ప్రాణాధార ఔషధాలు, టెస్ట్ కిట్లు, గ్లవ్స్, పీపీఈ కిట్లు ఇంకా వెంటిలేటర్ల వంటి వైద్య పరికరాలను అవసరం మేరకు సరఫరా చేసేందుకు కూడా భారత్ సిద్ధంగా ఉంది. జన్యుపరమైన నిఘా అలాగే వైరస్ యొక్క స్వభావాన్ని విశదీకరించడానికి సంబంధించిన పరిశోధన కోసం సహచర ఆఫ్రికా దేశాలకు సహకారం అందించే విషయాన్ని కూడా భారతీయ సంస్థలు సానుకూలంగా పరిగణిస్తాయి.

[గమనిక: భారత్ ఇప్పటివరకు, ఆఫ్రికాలోని 41 దేశాలకు 2.5 కోట్లకు పైగా మేడిన్ ఇండియా వ్యాక్సిన్ డోసులను సరఫరా చేసింది. ఇందులో 10 లక్షల డోసులను 16 దేశాలకు గ్రాంట్ రూపంలో అందించడం, 1.6 కోట్ల డోసులను కోవాక్స్ సదుపాయం కింద 33 దేశాలకు సరఫరా చేయడం కూడా ఉన్నాయి.]

**న్యూఢిల్లీ**

**నవంబర్ 29, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.